మన దేశం వ్యవసాయానికి మూలం

- కృత్రిక సంపద వైపు పరుగెడుతున్న ప్రజలు
- మాజీ మంత్రి సింగిరెడ్డిని రంజన్‌రెడ్డి

బస్తీపూర్‌లోనివ్యవ సాయ క్షేత్రంలో జీవాలనుప రిశీలిస్తున్న మాజీ మంత్రి

వనపర్తి, మే 18 : ప్రతి ఒక్కరూ వీలైనంతలో జీవాలను పెంచడం, ఉన్న కొద్దిపాటి స్థలంలో కూరగాయలు, పండ్లు సాగు చేసే సంస్కృతిని అలవర్చుకోవాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం చేవెళ్ల సమీపంలోని బస్తీపూర్‌లో డాక్టర్ శరత్ నిర్వహిస్తున్న మేకలు, గొర్రెల పెంపక క్షేత్రాన్ని మాజీ మంత్రి సందర్శించి మాట్లాడారు. ప్రజలు కృత్రిమ సంపాదనకు అలవాటుపడి పరుగెత్తుతున్నారని, అనాది కాలం నుంచి మనదేశం వ్యవసాయానికి మూలంగా నిలిచిందన్నారు. ప్రపంచ దేశాలకు సాగులో మెళకువలు నేర్పిందన్నారు. కానీ నేటి పరిస్థితుల్లో దేశం పురోగతి పేరుతో పారిశ్రామిక రంగం వైపు పరుగెత్తుతూ వ్యవసాయానికి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొలాలను కార్పొరేట్ వ్యవస్థలకు అప్పజెప్పి రాబోవు తరాలకు ఆహార ఉత్పత్తుల్లో పోషణశక్తి లేక యువత నిర్వీర్యం అయ్యే దిశగా నేడు మనం పయణిస్తున్నామన్నారు. ఇది భవిష్యత్తు తరాలకు ముప్పుగా మారానున్నదని హెచ్చరించారు. ఉన్నత విద్యాపంతులు వ్యవసాయ రంగాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చేస్తున్న కృషి అభినందనీయమైందన్నారు. తన వ్యవసాయ క్షేత్రంలో నిర్వహిస్తున్న పలు విషయాలను వారితో పంచుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ క్షేత్ర నిర్వాహకుడు శరత్ పాల్గొన్నారు.

బడిబయటి పిల్లలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, మే 18: చదువు మానేసి బడి బయట ఉన్న పిల్లలందరూ పాఠశాలల్లో చదువుకునేలా ప్రత్యేక దృష్టిసారించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో స్త్రీ, శిశుసంక్షేమ శాఖ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు పోలీస్, విద్యాశాఖ అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. జూన్ నుంచి అక్టోబర్ వరకు బడిలో చేరిన విద్యార్థులు కొంతమంది వ్యవసాయ పనులకు వెళ్తుండడంతో హాజరుశాతం తగ్గుతోందని, ఆ ప్రభావం పదోతరగతి పరీక్షల ఫలితాలపై పడుతున్నట్లు గుర్తించామన్నారు. అలాగే పిల్లల్లో విద్యాప్రమాణాలు పడిపోవమేకాక వారు చదువులో వెనుకబడే అవకాశం ఉందన్నారు. జూన్ 1నుంచి అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నందున మూడేండ్లు నిండిన చిన్నారులందరూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చేరేలా వారి తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కేంద్రాల్లో పిల్లలకు కల్పిస్తున్న సదుపాయాలు పోషకాహారాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కాగా ఆయాశాఖలో వారి పనితీరుపై ఆరాతీశారు. కార్యక్రమంలో నర్సింహ, హేమలత, కమలాదేవి, సుజాత ఉన్నారు.

నకిలీ మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

షాపును తనిఖీ చేస్తున్న డీఏవో

అమరచింత, మే 18: ఎరువుల దుకాణాల యజమానులు రైతులకు నకిలీ మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ హెచ్చరించారు. శనివారం ఆయన మండల వ్యవసాయ అధికారి వినయ్‌కుమార్, సహాయ అధికారి రాజేశ్‌తో కలిసి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలతోపాటు మండలంలో నిగాల్‌కడ్మూర్ లో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. మాట్లాడు తూ.. నకిలీ ఎరువులు, మందులను తయారు చేసేవారు వా నకాలం ప్రారంభం కావడంతో గ్రామాల్లోని రైతులకు మాయమాటలు చెప్పి విక్రయిస్తుంటారని, రైతులు అప్రమత్తంగా ఉండి అలాంటి వారిపై వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

విద్యాభివృద్ధికి సహకరించాలి

గట్టు, మే 18: గట్టు మండలంలో విద్యాభివృద్ధికి సహకారం అందించాలని అసెంబ్లీ స్పీకర్‌గడ్డం ప్రసాద్‌కుమార్‌ను గట్టు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్‌రెడ్డి కోరారు. శనివారం హైదరాబాద్‌లో స్పీకర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. విద్యాభివృద్ధికి వినతిపత్రం అందజేశారు. విద్యార్థులు చదువుల్లో బాగా రాణిస్తున్నారని వివరించారు. కళాశాలలో మౌలిక వసతులు కల్పించడంతోపాటు సైన్స్ సబ్జెక్టులకు అనుమతి ఇప్పించాలని, అధ్యాపకుల కొరత తీర్చాలని కోరారు. వెంటనే స్పందించిన స్పీకర్ కమిషనర్‌కు ఫోన్‌చేసి కళాశాలలోని అన్ని సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చినట్లు వారు తెలిపారు.

జోగుళాంబఅమ్మవారినిద ర్శించుకున్న గవర్నమెంట్ ఆఫ్ ఇండియాఅద నపు డైరెక్టర్ డాక్టర్ సంతోశ్‌కుమార్‌పాండే కుటుంబ సభ్యులు

WANTED TEACHERS
Classes : I to VII E/M
Subjects : All the Subjects
Spoken English Teacher : 01
NOTE : Candidates with English Medium back ground will be preferred.
Walk in Interview
Date: 20-05-2024 to 23-05-2024| Time:9:00 am to 4:00 pm
ARUNODAYA CONCEPT SCHOOL E/M
Library Road, Vidyanagar Colony
Kothakota, Wanaparthy Dist. T.S.,
Contact Nos.9440575352, 9440404808

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All
HOUSE FOR SALE
★Mahaboobnagar, Kamala Nehru Cly. Bayamma Thota, Indp. House 372 Yds. House No. 1-4-130/4/A9, E/F, 2000 Sft. Ph: 9949918256, 9440295825.
NT-327835
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

గ్రూప్-1 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులు

గ్రూప్-1 పరీక్షల పై నిర్వహించినవీ డియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లాకలె క్టర్

వీసీలో మాట్లాడుతున్నమ హేందర్‌రెడ్డి,అధి కారులు

వనపర్తి/గద్వాల, మే 18: జూన్ 9న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలను వనపర్తి, జోగుళాంబ గద్వాల జిల్లాల్లో పకడ్బందీగా నిర్వహించేందకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్లు, ఎస్పీ, అదనపు కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రాంతీయ సమన్వయ కర్తలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 563 గ్రూప్-1 పోస్టులకు ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిందని, జూన్ 9వ తేదీన ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పరీక్షకు దాదాపు 4లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, జూన్ 9వ తేదీన ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పరీక్షను పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి పూర్తి చేయాలని సూచించారు.

పరీక్ష నిర్వహణలో గతంలో రెండుసార్లు పొరపాట్లు జరిగాయని, వాటిని పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో సంబంధిత అభ్యర్థులకు సరిపడా అవసరమైన మేర వసతులు కల్పించాలని, ఫర్నీచర్, టాయిలెట్స్, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేవిధంగా చూడాలని తెలిపారు.

పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒకరోజు ముందుగా వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధ్రువీకరించుకోవాలని, బయోమెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 9 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, అభ్యర్థులు రెండు గంటల ముందు వచ్చే విధంగా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల ల్లో 10గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని, అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డుతో పాటు గుర్తింపు కార్డు, బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్ను తీసుకొని రావాలన్నారు. జిల్లాలోని పరీక్షా కేంద్రాలకు ఇన్‌చార్జీలను నియమించాలని, జిల్లా అధికారులతో కూడిన ఫ్లయింగ్ స్క్వాడ్ సిద్ధం చేయాలని, పరీక్ష నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని నియమించాలని కలెక్టర్లకు సూచించారు. అభ్యర్థుల అవసరాల మేరకు అదనపు బస్సులు ఆయా రోడ్డుల్లో నడిపేవిధంగా ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కౌంటర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.

గద్వాల కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ.. జిల్లాలో 5,231 మంది అభ్యర్థుల కోసం 14పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, సీసీ కెమెరాల ఏర్పాటుతోపాటు, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలను విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.

వనపర్తి కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గ్రూప్-1 పరీక్షలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కట్టుదిట్టంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

మాట్లాడుతున్నవన పత్రికలె క్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి టౌన్, మే 18: ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మే 24నుంచి ప్రారంభమయ్యే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు తమ బాధ్యతల ను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. స్ట్రాంగ్‌రూమ్ వద్ద పోలీస్ భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయాలని అదనపు ఎ స్పీ రామదాస్ తేజావత్‌కు సూచించా రు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్, సమయానికి ఆర్టీసీ బస్సు లు నడుపాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మౌలిక వసతులతోపాటు ప్రథమ చి కిత్స కిట్లతో ఏఎన్ఎం, ఆశా వర్కర్లను నియమించాలని వై ద్యాధికారిని ఆదేశించారు. పరీక్షలు జరుగనున్న ప్రాం తంలో 144సెక్షన్ అమలు చేసేవిధంగా తాసీల్దార్లు చర్యలు తీసుకోవాలని, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేలా చూడాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఉండేవిధంగా చూడాలన్నారు. అవసరమైన చోట స్కైవ్‌లను ఏ ర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇంటర్ నోడల్ అధికారి మద్దిలేటి మాట్లాడుతూ.. మే 24నుంచి జూన్ 3 వర కు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంట రీ పరీక్షలను వనపర్తి నుంచి 6,134 మంది విద్యార్థులు రాయనున్నారని, అందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 3,978 ఉండగా ద్వితీయ సంవత్సరంలో 2,156 మంది పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. ఉదయం 9గం టల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ప్రథమ సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2:30గంటల నుంచి సా యంత్రం 5:30గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఉంటాయని వివరించారు. సమీక్షలో అదనపు కలెక్టర్ నగేశ్, అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, జిల్లా వైద్య, ఆ రోగ్య అధికారి జయచంద్రమోహన్, తాసీల్దార్ కిషన్‌నాయక్, ఆర్టీసీడీఎం తదితరులు పాల్గొన్నారు.

- వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ఘనంగా కన్యకాపరమేశ్వరి జయంత్యుత్సవం

గద్వాలటౌన్, మే 18: కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంత్యుత్సవాలను జిల్లాకేంద్రంలోని రాజవీధి ఆలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. గణపతి, గోపూజలను భక్తిశ్రద్ధలతో చేశారు. అనంతరం వాసవీమాతా హోమాన్ని వైభవంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి మహిళలు కుంకుమార్చన చేశారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తిని ప్రత్యేక రథంపై ఊరేగించారు. అలాగే ఎమ్మెల్యే బండ్ల సతీమణి బండ్లజ్యోతి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో రాము, శ్రీనివాసులు, సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం, మే 18: కన్యకాపరమేశ్వరీ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో ని చిన్న అమ్మవారిశాల, పెద్ద అమ్మవారి శాలలో ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రజిత్‌కుమార్, ఆర్యవైశ్య మండలాధ్యక్షుడు సరళాదేవి వెంకటరమణ, శ్రీనివాసులు కిష్టయ్య, రాఘవేంద్ర, రమేశ్‌కుమార్, అమర్‌నాథ్, సాహితి, ప్రసన్నలక్ష్మి, శ్రీదేవి, విమలమ్మ, పాల్గొన్నారు.

వడ్డేపల్లిలో..

వడ్డేపల్లి, మే 18 : మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్‌లో శనివారం వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు.

గద్వాలలోఅమ్మవారికి ప్రత్యేక పూజలుని ర్వహిస్తున్న భక్తులు

మల్దకల్‌లో..

మల్దకల్, మే 18: మండల కేంద్రంలో కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవీ మాతా జయంత్యుత్సవాలను ఆ ర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మల్దకల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా వాసవీ సమితి అధ్యక్షుడు నాగరాజు, ఆర్యవైశ్యులు, మహిళలు, సంఘం నాయకులు న రేందర్ శెట్టి, ప్రవీణ్, రాజు, సాయికుమార్ అశోక్‌శెట్టి పాల్గొన్నారు.

మామిడి పండ్ల రసంతో అభిషేకం

కొత్తకోట, మే 18: పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీమాత జయంతిని అమ్మవారిని మామిడి పండ్ల రసంతో అభిషేకించారు. ఆలయంలో పంచామృతాభిషేకం నిర్వహించారు. ఎంపీపీ గుంతమౌనిక, మాజీవైస్ ఎంపీపీ గుంతమల్లేశ్ పట్టువస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో సురేశ్, చంద్రకాంత్, శివ, శంకర్, విజయ్‌కుమార్, శ్రీను, వెంకటరమణ పాల్గొన్నారు.

బైక్, కారు ఢీకొని ఇద్దరికితీ వ్రగాయాలు

ఉండవెల్లి, మే 18 : ద్విచక్ర వాహనంను కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర రక్తగాయాలైన ఘటన శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాలు అలంపూర్ మండలం లింగనవాయికి చెందిన లక్ష్మణస్వామి, బీసన్న ద్విచక్ర వాహనంపై స్వగ్రామంనుంచి బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలోని మద్దిలేటిస్వామి దర్శనం కోసం వెళ్తున్నానరు. అలంపూర్‌చౌరస్తా ఉత్తర ఫుడ్స్ దగ్గరికి రాగానే హైదరాబాద్ నుంచి కర్నూలు వైపు వెళ్తున్న కారు వెనుక నుంచి ద్విచక్రవాహానాన్ని ఢీకొన్నది. దీంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడటంతో లక్ష్మణస్వామి, బీసన్నకు తీవ్ర రక్తగాయాలతో పాటు ఇద్దరికి కాలు విరిగిపోయాయి. దీంతో స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో గాయపడిన ఇద్దరిని కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన కారు హైదరాబాద్‌కు చెందిన జగదీష్‌గౌడ్‌గా గుర్తించారు. లక్ష్మణస్వామి భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు కొన్నసాగిస్తునట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆర్థికసాయం అందజేత

గోపాల్‌పేట, మే 18: మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన కావలి కృష్ణమ్మ (70), బుద్దారం గ్రామానికి చెందిన మొల్గారి చంద్రశేఖర్‌గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మృతుల కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక్కో కుటుంబానికి అందజేసిన రూ.5వేల ఆర్థిక సాయాన్ని మృతుల కుటుంబాలకు అందజేశారు. పరామర్శించిన వారిలో పెంట్రావు, ఎల్లగౌడ్, నరేందర్, రవి, తిరుపతయ్య, వెంకటస్వామి, బాలరాజు, శ్రీనివాసాచారి, రాజబాబురెడ్డి తదితరులు ఉన్నారు.

దాబా దగ్ధం

గట్టు, మే 18: ప్రమాదవశాత్తు సిలిండర్ నుంచి గ్యాస్ లీకై దాబా గుడిసె దగ్ధమైన ఘటన మండలంలోని పెంచికలపాడు స్టేజీ సమీపంలో శనివారం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. ఆరగిద్దకు చెందిన మారెప్ప దాబా గుడిసె నిర్మించుకొని చేపల వంటకాలను తయారు చేసి విక్రయిస్తూ ఉపాధి పొందేవాడు. వంట చేస్తుండగా సిలిండర్ నుంచి గ్యాస్‌లీకై ఒక్కసారిగా మంటలు వ్యాపించి దాబా గుడిసె దగ్ధమైంది. ఘటనలో వంట సామగ్రి, ఫ్రిజ్, ఇతర వస్తువులు కాలిపోయాయి. రూ.1.5లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు వాపోయాడు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని మారెప్ప కోరుతున్నాడు.

ప్రాచీన కళలను కాపాడుకుందాం

ఖిల్లాలో మాట్లాడుతున్నడ ప్పకళా కారులు

ఖిల్లాఘణపురం, మే 18: ప్రాచీన కళలను కాపాడుకుందామని, డప్పు కళాకారులను బ తికించుకుందామని డప్పు కళాకారుల సం ఘం మండల అధ్యక్షుడు అశోక్ అన్నారు. శ నివారం మండల కేంద్రంలో తెలంగాణ డప్పు కళాకారుల సంఘం 6వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమా ల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడారు. డప్పు కళాకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, రాష్ట్రంలోని 12లక్షలకు పైగా కళాకారులు డప్పు జీవనంగా బతుకుతున్నారన్నారు. ప్రతి డప్పు కళాకారుడికి ప్రభుత్వం గుర్తింపు కార్డును ఇవ్వాలని, 50ఏండ్లు నిండిన వారికి రూ.3వేల పింఛన్, జీవిత బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు కుర్మయ్య, ఆంజనేయులు, శేఖర్ పాల్గొన్నారు.

మద్యం దుకాణంలో చోరీ

కనకదుర్గ వైన్స్‌లో డాగ్ స్క్వాడ్‌తో పరిశీలిస్తున్న పోలీసులు

గోపాల్‌పేట, మే 18: మండల కేంద్రంలోని వైన్‌షాపులో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి క్యాష్ కౌంటర్‌లో ఉన్న రూ.25వేల నగదు దోచుకెళ్లారు. ఎస్సై హరిప్రసాద్ కథనం మేరకు.. శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు మండల కేంద్రంలోని చాకల్‌పల్లి రోడ్డు లో ఉన్న కనకదుర్గ వైన్ షాపు పైకప్పును ఆక్సా బ్లేడుతో కట్ చేసి లోపకికి చొరబడ్డారు. క్యాష్ కౌంటర్‌లో ఉన్న రూ.25వేల నగదు, మద్యం బాటి ల్స్ ఎత్తుకెళ్లారు. శనివారం ఉదయం వైన్‌షాపు క్యాషియర్ యుగేందర్‌గౌడ్ వెళ్లి చూడగా పైకప్పు రేకులు తొలగించినట్లు కనిపించాయి. అనుమానం వచ్చి క్యాష్‌కౌంటర్ వద్దకు వెళ్లి చూడగా.. అందులో ఉన్న నగదు కనపడలేదు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంను రప్పించి పరిశీలించారు. యుగేందర్‌గౌడ్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గోపాల్‌పేట, మే 18: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. ఎస్సై హరిప్రసాద్ కథనం మేరకు..వనపర్తికి చెందిన గంధం పెద్దస్వామి(39) చూసేందుకు గోపాల్‌పేటకు వచ్చాడు. శనివారం బహిర్భూమికి వెళ్లాలని రోడ్డు దాటుతుండగా అదే గ్రామానికి చెందిన శ్రీను బైకుతో ఢీకొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం వనపర్తి దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్ తరలించారు. బాధితుడి సోదరి లక్ష్మి ఫిర్యాదుమేరకు శ్రీనుపై కేసునమోదు చేశారు.

ముమ్మళ్లపల్లిలో చోరీ

కొత్తకోట, మే 18: మండలంలోని ముమ్మళ్లపల్లిలో గోకారి రాంచంద్రి ఇంట్లో శనివారం గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి చోరీకి పాల్పడినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం. శనివారం మధ్యాహ్నం ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న 4.8 గ్రాముల నగలను అపహరించారు. క్లూస్ టీంను రప్పించి దర్యాప్తు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల అర్బన్, మే 18: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కాలేజీల్లో మొదటి విడుత ప్రవేశాలకు దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కాలేజీ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ సత్యనారాయణ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన తెలియజేస్తూ 2024-25, 2024-26 విద్యా సంవత్సరంలో ఎన్‌సీవీటీ పాట్రన్ కింద ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ వివిధ కోర్సుల్లో అడ్మిషన్ కొరకు కింద తెలిపిన ట్రేడ్లలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపా రు. ఎలక్ట్రిషన్ 2ఏండ్లు, ఫిట్టర్ 2, డ్రాట్స్మన్2, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ 2, మెకానిక్ డీజిల్ 1, కోప1, కోర్సులకు ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

క్షయవ్యాధిగ్రస్తుల అనుమానిత సర్వే

పాన్‌గల్, మే 18: మండలంలోని గోప్లాపూర్‌లో వైద్యాధికారులు సంతోషమ్మ, రాంచందర్, సతీష్ ఆధ్వర్యంలో శనివారం క్షయవ్యాధిగ్రస్తుల అనుమానిత స ర్వే చేపట్టి తెమడను సేకరించారు. ఈసందర్భంగా మా ట్లాడుతూ.. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, స్వ ల్పకాలంలో బరువు తగ్గడం, దగ్గితే ఛాతీలో నొప్పి, దగ్గి తే తెమడతోపాటు రక్తం పడడం, రాత్రి వేళల్లో చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. ఈ లక్ష ణాలు ఉన్నవారు వైద్యనిర్ధారణ పరీక్షలు చేయించుకొని తగిన మందులు వాడాలని కోరారు. ప్రతిఒక్కరూ వ్యక్తి గత, పరసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. కార్య క్రమంలో నర్సమ్మ, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సమయానికి బస్సును నడపాలి

వనపర్తి టౌన్, మే 18: వనపర్తి నుంచి చిన్నంబావి మండలం చెల్లపాడ్‌కు బస్సును సక్రమంగా, సమయానికి నడపాలని శనివారం చెల్లపాడు గ్రామస్తులు జిల్లా కేంద్రంలోని డిఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎత్తం నాగేశ్ మాట్లాడుతూ.. వనపర్తి నుంచి వీపనగండ్ల, పాన్‌గల్, చెల్లపాడుకు బస్సు సక్రమంగా రాకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వినతిలో పేర్కొన్నారు. పాన్‌గల్, చెల్లపాడు బస్సు సమయానికి రావడంలేదని బస్స